జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 3 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



# మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

- పులి గుండాల ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని వినతి



**సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, ఎన్విరాన్ మెంట్ మంత్రి కొండా సురేఖను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం రాత్రి హైదరాబాద్ సెక్రటేరియట్ లో ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని

మిగతా 2 లో...



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... డౌన్ డౌన్

- నిరసనగా భారీ స్థాయిలో రోడ్డెక్కిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు, అక్రమ కేసులు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖమ్మం జెడ్ పి సెంటర్లో బిఆర్ఎస్ భారీ నిరసన, ధర్నా, రాస్తారోకో

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్.పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాడి సాధించిన గౌరవం కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి క మిషన్ల పేరుతో, ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్ ను బద్నాం చేస్తే ప్రజాక్షేత్రం లో ఎండగడతామని, అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి–కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్ర నేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, టేకులపల్లి ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు.

మిగతా 2 లో...



# మహబూబాబాద్ లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ప్రారంభోత్సవం

- 186 కోట్ల వ్యయంతో నిర్మాణం
- విద్యార్థులతో మమేకమైన మంత్రులు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా సుమారు 186 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన మెడికల్, నర్సింగ్ కాలేజీలతో పాటు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలుర–బాలికల హాస్టల్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్,

మిగతా 2 లో...



# కనుమరుగవుతున్న.. ఎస్సారెస్పీ కాలువలు

- పిచ్చి మొక్కలతో పెద్ద వృక్షాలతో దర్శనమిస్తున్న నీటి కాలువలు.
- నీరు రావటం లేదన్న నేపంతో అందిన కాడికి కలుపుకుంటున్న రైతులు.
- కాలువలను సైతం ఆక్రమిస్తున్న బడా రైతులు.

**తిరుమలాయపాలెం, ఆగస్టు 2, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలానికి సరిహద్దు గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువలను సైతం తమ

మిగతా 2 లో...



# మంజూరు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

**రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**

- అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి
- కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

పలు సమస్యలపై ఆమెకు విన్నవించారు. పులిగుండాల ప్రాజెక్ట్ పర్యాటకంగా మార్చేందుకు శంకుస్థాపనకు మీరు రావాలని,అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆమెకు తెలియ జేశారు.నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని విన్నవించగా, సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అమలు చేస్తానని విన్నపాలను పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ చౌదరి ఉన్నారు.

## మహబూబాబాద్ లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ప్రారంభోత్సవం



(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి,స్వాతి,ప్రకాశ్ పాండే,మైదేహి వర్మ,అనీషా,యతేశం తదితర వైద్య విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ, పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు.జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత కోటా సాధించేందుకు మంత్రివర్గం త్వరలో ఢిల్లీకి వెళ్లనుందని వివరించారు.వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి,అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

## మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం,ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె.ఉమ, సిహెచ్.సునీత,వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత,వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు,నిర్మాణం ఖర్చు,బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది,మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు.అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్,తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,తహశీల్దార్లు రవికుమార్,రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి,అధికారులు,తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్

(మొదటి పేజీ తరువాయి...)

నీటి చుక్క ఇవ్వలేదు కానీ కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ–కాంగ్రెస్ కలసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.సి. గోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్, వన్ టౌన్, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్



నగర కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోస్లీనా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమా వీరభద్రం, కూరాకుల వలరాజు,దండా జ్యోతి రెడ్డి,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఎ కిరణ్,మాజీ కార్పొరేటర్లు,నాయకులు, బి ఆర్ టి యు కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ కాలువలు

(మొదటి పేజీ తరువాయి...)

భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్న పలువురు రైతులు. ఎస్సారెస్పీ కాలువలో చెట్లు పిచ్చి మొక్కలు బాగా పెరగడంతో ఈ కాలువల ద్వారా రైతాంగానికి నీళ్లు అందటం లేదన్న నేపంతో తిరుమలాయపాలెం, పిండిప్రోలు, కొక్కిరేణి, ఖమ్మం రూరల్ మండలం సీతారాంపురం గ్రామాలు తిరుమలాయపాలెం మండలం సరిహద్దు గ్రామాలు లో రైతులకు ఉపయోగపడే కాలువలలో చెట్లు దిట్టంగా పెరిగి నీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్నాయి .ఇదే అదును చూసుకొని రైతులు ఎట్లాగో కాలవలలో నీళ్లు పారటం లేదని ఆ భూమిని కాలువలు పూడ్చేసి ఆ భూమిని తమ భూమిలో కలుపుకున్న వైనం దర్శనమిస్తుంది గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తపనతో ఆనాటి ప్రభుత్వాలు ఎస్సారెస్పీ నీళ్లను ఇప్పుడు అదే కాలువల ద్వారా పాలేరు రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ భక్త రామదాసు ద్వారా నీటిని రైతులకు పంట కాలువల ద్వారా అందిస్తుంది. కానీ ఆ కాలువలలో ఇప్పుడు ప్రస్తుతం నీరు ప్రవహించే పరిస్థితి లేదు. పిచ్చి మొక్కలు దట్టమైన చెట్లతో కాలువలు దర్శనమిస్తున్నాయి ఇదే అదనగా చూసుకొని రైతులు ఆ కాలువలను సైతం ఆక్రమిచి కలుపుకొన్న ఇదంతా చోద్యం చూస్తున్న ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసేది లేదు కాలువల పరిస్థితిలో పట్టించుకునే పరిస్థితి అంతకన్నా లేదు. అసలు తిరుమలయపాలెం మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా లేరా ఉంటే కాలువల పరిస్థితి ఇలా ఎందుకు తయారవుతుంది. ఏకంగా ఒక రైతు కాలువకు గండిపెట్టి చింతపల్లి పరిధిలో కాలవలో ముందుకు పోకుండా భూమిని ఆక్రమించి కాలువ భూమిని ఆక్రమించుకున్నాడు ఇంత జరిగినా గాని తిరుమలయపాలెం ఇరిగేషన్ అధికారులు ఎస్సారెస్పీ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు వర్షపు నీరుతో కాలువల ద్వారా పోవాల్సిన నీరు పోకుండా పక్కన రైతుల పొలాలలో చేరి పంటలను నష్టానికి గురిచేస్తుంది. కాలువ భూమిని ఆక్రమించుకున్న రైతులు మందలిచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులను అడిగే పరిస్థితి అంతకన్నా లేదు. ఈ పరిస్థితిపై ప్రభుత్వ అధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఉన్న కాలువలకు కూడా రైతులు ఏసరపెట్టే పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలను ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకోవాలని కాలవలలో పెరిగిన దట్టమైన చెట్లను పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేయాలని ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి కాబట్టి రైతులకు నీరు అవసరం పోవచ్చు కానీ మరో రెండు నెలలు పోతే రైతులకు ఈ కాలువల ద్వారా నీరు చాలా అవసరం ఉంటుంది దానిని దృష్టిలో పెట్టుకొని అయినా ఇరిగేషన్ అధికారులు కాలువలకు మరమ్మతులు చేపించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.

## మాజీ సిఎం వైఎస్ఆర్ కి ఘన నివాళులు



**బోనకల్, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో వైసిపి మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు ముష్టికుంట్ల గ్రామ అధ్యక్షుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు,రైతు బంధువుడు పేద ప్రజలకు దేవుడు ఆరోగ్య శ్రీ దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కులము మతం చూడకుండా పార్టీలకు బాధ్యతగా ప్రతి పేద ప్రజలను సొంత ప్రజలుగా ఆదరించి ఉమ్మడి రాష్ట్రాన్ని ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొచ్చిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కీర్తించారు,చదువుకునే ప్రతి పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ రైతులకు రుణమాఫీ దాత రైతుకు సబ్సిడీ మందు కట్టలు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన మహానుభావుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు,ఈ కార్యక్రమానికి ఎస్కే నభి సాహెబ్ ఎస్.కె రెహమాన్ బంధం నాగభూషణం మర్రిప్రేమ్ కుమార్ మందా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళ వారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఖమ్మం నగరం లోని ఆర్జేసి కళాశాల ప్రాంగణం లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్ర కాపు జె ఎ సి అధ్యక్షులు చందు జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అవమానాల్ని, కష్టాలను ఎదుర్కొని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా ఎన్నుకోబడి దేశ ప్రధాని సైతం గౌరవించ బడేలా కాపుల గౌరవాన్ని పెంచారన్నారు. తెలంగాణా లో మున్నూరు కాపులను క్రమం గా తక్కువ చూపుతూ చివరికి మంత్రి పదవి కూడా నోచుకోని పరిస్థితి సృష్టించారని అన్నారు. పవన్ కళ్యాణ్ ను ఆదర్శం గా తీసుకొని తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపు లు బీసీ లను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలు

- **ప్రజలు మరువలేని నాయకుడు వైఎస్సార్ భాగం**



**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని కల్లూరు మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. నీరజ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ రాజకీయాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణ యుగం అని కొనియాడారు. వైయస్సార్ తీసుకొచ్చిన పథకాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని వైఎస్ ఆర్ ప్రజానీకానికి తలపెట్టిన పథకాలు తర్వాతి ప్రభుత్వాలు కూడా కొనసాగించేలా ఉన్నాయంటే వైయస్సార్ దర్శనీయతకు నిదర్శనం అని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ 108, నిరుపేద విద్యార్థుల చదువులకు కొరకు ఫీజు రీయంబర్స్మెంట్, రాష్ట్ర రైతాంగ ప్రజలకు రైతుల రుణ మాఫీ, ఉచిత కరెంటు మొదలైన పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపాయి అని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరతరాలకు నిరుపేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మరువలేని మహా నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, కె.వి.ఆర్, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఏనుగు సత్యంబాబు, పోట్రు కృష్ణ అర్జున్ ఇనుముల రుక్మిణి, భాగం ప్రభాకర్ చౌదరి,తురావలీ, ఎస్డి బాజీ, పొన్నూరు వెంకటేశ్వరరావు, దయాల కిషోర్, దామాల రాజు, సురేషు ఉబ్బన శ్రీనివాసరావు, రాంబా బు, జంగా నరసింహారావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, బీరవల్లి మాధవ్, ముక్కారపు విజయ రావు, శివ నాయక్, పసుపులేటి శీనువాసరావు మట్టా రామ కృష్ణ, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్02(ప్రజా జ్యోతి)** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మచ్చలేని, మకుటం లేని మహారాజుగా పరిపాలన అందించి,ప్రజల గుండెల్లో కొలువైన నాయకుడిగా సుపరిపాలన అందించారన్నారు. ఆయన పరిపాలనలో చరిత్ర తిరగరాసే విధంగా సంక్షేమ పథకాలు అందించారని ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్ ,జలయజ్ఞం,ఉచిత విద్యుత్ వంటి బృహత్తరమైన పథకాలను నిరుపేదలకు అందించి, ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, శత్రువుల సైతం క్షమించే మనస్సు ఉన్న మహనీయుడు హెలికాప్టర్ యాక్సిడెంట్ లో మృతి చెందటం బాధాకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, పానెం ఈశ్వర్, ఆంగోతు రామారావు,డిఎన్ చారి మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,సూర్య,దండు యోహాను, దామెర రమేష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సేంద్రీయ పద్ధతిలో పండ్ల మొక్కల పెంపకం పై అవగాహన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయాలస ముదాయ ఆవరణలో జిల్లా ఉద్యానవన అధికారి డిడి మధుసూదన్ ఆధ్వర్యంలో సేంద్రియ పద్ధతిలో మామిడి, దానిమ్మ,అరటి, గంగరేగి, స్టార్ ఫ్రూట్, సపోటా, మల్బరీ పండ్లు పెంపకం గురించి పెంచిన పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఔషధ విలువల గురించి, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అవగాహన కల్పించారు. ఎస్ హెచ్ ఓ అనితశ్రీ, గార్డెన్ ఇన్చార్జి హసీనా బేగం, కేర్ టేకర్ వెంకన్న బిల్డింగ్ ఇంచార్జ్ పాల్గొన్నారు.

## వైయస్సార్ అంటే సంక్షేమ పథకాల ప్రదాత

- **మండల కాంగ్రెస్ నాయకులు**



**కారేపల్లి, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి:** వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రదాత అని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కారేపల్లి సినిమా హాలు సెంటర్లోని దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చేవెళ్ల నుంచి శ్రీకాకుళం వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ ది, అధికారంలోకి వచ్చినంక ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలను గత ఏ ప్రభుత్వము ప్రవేశపెట్టని విధంగా స్థిరస్థాయిగా నిలిచిపోయే పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందిన ఘనత వై ఎస్ ఆర్ కే దక్కిందని అన్నారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలైనటువంటి ఫీజు రియంబర్మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104, పోలవరం ప్రాజెక్టు, రైతులకు ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో పథకాలు ఈనాటి వరకు అమలులో ఉన్నాయి. ప్రజల కోసమే తన జీవితం అర్పించాడు. ప్రజాసేవకే వెళుతూ కానరాని లోకాలకు వెళ్లాడు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయన సేవలను, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను ఏనాటికి మరిచిపోరని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల, పప్పుల నిర్మల, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, సురేంద్ర మనియార్, ధారావత్ వినోద్, అడప పుల్లారావు, మేదరి తోని, ఎస్కే మస్జీద్ భాష, తాసిద్దిన్, మంగ్య నాయక్, కురస సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్02(ప్రజా జ్యోతి)** అశ్వరావుపేట నియోజకవర్గంలో బెండాల పాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను బుధవారం ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి, సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ బహిరంగ సభ మధ్యాహ్నం 03:00 జరుగుతుంది కాబట్టి సత్తుపల్లి మండల పట్టణ లోని ప్రజలు బుధవారం ఉదయం 12 గంటలకు స్థానిక క్యాంపు కార్యాలయానికి రావాలని తెలిపారు. వేంసూరు, పెనుబల్లి,కల్లూరు మండల ప్రజలు ఉదయం 12:30కి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్దకు రావాలి అని, అక్కడినుండి కార్లు, ద్విచక్ర వాహనాలు, భారీ ర్యాలీతో సీఎం సభకు బయలుదేరుదామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు అందరూ విచ్చేయు చున్నారు కాబట్టి విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

- **కాలేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం ఆపాలి.**

**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ ఎంక్వైరీ కి నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదేశానుసారం. కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కల్లూరు మెయిన్ సెంటర్లో గల డా,, బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు బి ఆర్ ఎస్ నాయకులు మెడలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. కల్లూరు మండల అధ్యక్షులు పాలెప రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన 18 నెలల పాలన అయినా రాష్ట్ర ప్రజలు, రైతాంగ సమస్యలతో సతమతమవుతుంటే పట్టించుకోకుండా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధింపులతో బి ఆర్ ఎస్ పార్టీని మస్కబార్చే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కల్లూరు పట్టణ మండల పరిధి ప్రజా ప్రతినిధులు, మాజీ జె డ్పి టి సి లు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామ కృష్ణ, సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, సర్వనేని అంజయ్య, దేవరపల్లి భాస్కరరావు, కొమ్మనేని నరసింహారావు, మేకల కృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, షేక్ కమ్లి, సరాబ్ వెంకటేశ్వర రావు, ఖమ్మం పాటి రమేష్, ఏనుగు అంజి, గంగవరపు శ్రీను బానోతు కృష్ణ, నేపాల్, కొరకప్పు ప్రసాద్, సామేలు వీరయ్య, విశ్వనాథం, కంచ పోగు సురేష్,ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## ప్రజాలకు మెరుగైన వైద్యం అందించాలని వినతిపత్రం అందజేత



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం.నేలకొండపల్లిమండలంలోని ప్రజాలకు సీజన్ వల్ల వచ్చే వ్యాధులు కు మైరుగైన వైద్యం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రి డాక్టర్ రాజేష్ కు,మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడారు.గత 15రోజులు గా మండల వ్యాప్తంగా,కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా,విష జ్వరలతో,భాదపడుతున్నారు అని తెలిపారు.ప్రభుత్వ అసుపత్రి లో రోజు రోజుకు ఓపి పెరుగుతుంది అని అన్నారు.ఒక్క రోజు 300 ఓపి ఉంటే అందులో దాదాపు,100 వైరల్ జ్వరం తో వస్తున్నారు అని తెలిపారు.వారికీ మెరుగైన వైద్య తో మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలి అని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రజలను రోగుల బారి నుంచి కాపాడలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రాధన కార్యదర్శి బజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొండ హర్ష వర్ధన్,మహిళా మెర్చా మండల అధ్యక్షులు కందరబోయిన వెంకటరమణ,ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరాత్నం,మండల నాయకులు గొపి,నాగసాయి, సూరిబాబు,వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం నమోదు చేసుకోవాలి

- **మండల ఏవో బట్టు అశోక్ కుమార్**



**కారేపల్లి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:** మండలంలో గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల వలన పంట నష్టం జరిగిన రైతులు తమ సంబంధిత ఏ ఈ ఓల వద్ద పంట నష్టం నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ మంగళవారం ఒక పరికటనలో తెలియజేశారు. సింగరేణి, పేరుపల్లి రెవెన్యూ పరిధిలోగల రైతులు సింగరేణి క్లస్టర్ ఏ ఈ ఓ మున్నిని సంప్రదించాలి. ఫోన్ నెంబర్: 9281037129.గేట్ కారేపల్లి, మాదారం, కమలాపురం రెవెన్యూ పరిధి రైతులు గేట్ కారేపల్లి క్లస్టర్ ఏఈఓ చంద్రకళ ని సంప్రదించాలి. ఫోన్ నెంబర్: 9281037126.మాణిక్యరాం, రేలకాయలపల్లి బాజుమల్లాయిగూడెం రెవెన్యూ పరిధి రైతులు మాణిక్యారాం క్లస్టర్ నరేష్ ని సంప్రదించవలసిందిగా కోరారు. ఫోన్ నెంబర్: 92810 37128.విశ్వనాథపల్లి, కోమట్లగూడెం రెవెన్యూ పరిధిలోగల రైతులు కోమట్ల గూడెం క్లస్టర్ ఏఈఓ మహేష్ని సంప్రదించాలి. ఫోన్ నెంబర్: 92810 37127.ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో గల రైతులు ఉసిరికాయలపల్లి క్లస్టర్ ఏఈఓ ప్రమీలని సంప్రదించాలి. ఫోన్ నెంబర్: 9281037130. అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అన్నదానం - భక్తికి, మానవత్వానికి ప్రతిబింబం: తిలక్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రతి ఏటా ఎంతో వైభవోపేతంగా జరిగే గణేష్ నవరాత్రులు కేవలం మతపరమైన వేడుకలు మాత్రమే కావని, అవి భక్తి, సేవా భావాలను చాటి చెప్పే గొప్ప పండుగని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.ఖమ్మం నగరంలో పలు గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఆయా మండపాల్లో జరిగిన అన్న ప్రసాద వితరణను తిలక్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద జరిగే పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు,అన్నదానం కార్యక్రమాలు గణేష్ నవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నాయన్నారు.ఈసారి కూడా, నగరంలోని అనేక గణేష్ మండపాల కమిటీలు,స్వచ్ఛంద సంస్థలు, భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహిన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెల్ల కృష్ణవేణి 36వ డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ లో కె మధుసూదన్,కే రూపేష్, కె శ్రీ గౌతమి, నాగ కార్తికేయ,లోకేష్, సిహెచ్ సువాస్,వి.మురళీకృష్ణ, టీం విజ్ఞాహరా అసోసియేషన్ మోహనాచారి,దినేష్,మనోహర్,రిషిత్, మహేష్, వంగవీటి శబరి,తోట రంగారావు, పి సి కె తోట మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.1,0116 లక్షల విరాళం అందజేత



**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లోని హనుమా తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయనికి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ తమ వంతుగా రూ.1,0116 విరాళం అందజేశారు.రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దివ్య ఆశీస్సులతో సదర్ విరాళంను ఆలయ కమిటీ చైర్మన్ ధరావత్ రాందాస్ నాయక్, కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ ఆలయ నిర్మాణంలో తమ వంతుగా ఆర్థికచేయూతనిచ్చేందుకు మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లు కూడా ముందుకు వచ్చారు.. భక్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు మోహన్ నాయక్ ను అభినందించారు.

## బచ్చోడు తండా గ్రామపంచాయతీ ఎప్పుడూ తాళంతో దర్శనం

- నిర్లక్ష్య కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి :** మండలంలోని బచ్చోడు తండా గ్రామంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు చెరువులను తలపించేలా మారి, డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోవడంతో గ్రామం చెత్తలో మునిగిపోయింది. ప్రతిచోటా మురుగు పేరుకుపోవటం, దోమలు విపరీతంగా పెరిగిపోవటం గ్రామ ప్రజల జీవనానికి పెద్ద ముప్పుగా మారింది. గతేడాది డెంగ్యూ వైరస్ తీవ్రంగా వ్యాపించి గ్రామాన్ని వణికించగా, ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతం కానున్నదన్న భయం ప్రజల్లో నెలకొంది .గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎప్పుడూ తాళం వేసి ఉండటం, గ్రామ కార్యదర్శి ఎప్పుడూ కనిపించకపోవటం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. శుభ్రతా కార్యక్రమాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఆటలాడుతున్న ఈ కార్యదర్శిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తండావాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు లేకపోతే ప్రజల జీవన స్థాయి పూర్తిగా ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చాలి. ఉన్నత అధికారులు నిర్లక్ష్య కార్యదర్శి పై గట్టి చర్యలు తీసుకోవాలని ఘాటుగా హెచ్చరిస్తున్నారు.






## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో
## ఘనంగా మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వర రావు శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మరియు శ్రేణులతో కలిసి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. నాడు ఆయన అమలుచేసిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు నేటికీ చిరస్థాయి గా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, బద్దె నిరంజన్,చామకూరి చామకూరి వెంకటనారాయణ, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మూడు ముంతల గంగరాజు యాదవ్,నల్లమోతు లక్ష్మయ్య,నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, బీరెడ్డి రమేష్,నూకారపు వేంకటేశ్వరరావు,కమతం రామకృష్ణ,మహమూద్, షేక్ రజ్జీ,కాళంగి కనకరాజు, లింగాల రవికుమార్,జాకీర్ హుస్సేన్, రమణ, పాషా, గోపాల్,యూసఫ్, భూక్యా సురేష్ నాయక్, చల్లా ప్రతిభా రెడ్డి, సుకన్య,అన్నపూర్ణ,కందుల శ్రీనివాస్, బాబూరావు,వేల్పుల మురలి, అభిరామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే అందించాలి:ఏఐటీయూసీ



**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ కార్మికులు సిబ్బందికి వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి కమిషనర్ కు వినతిపత్రం అందించారు. కల్లూరు లోని మునిసిపాలిటీ పరిధిలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులు, కు గత మూడు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని పెరిగిన వేతనాలు ,పెండింగ్ వేతనాలు, వెంటనే అందించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికుల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు సలహాదారులు జిల్లా ఏ ఐ టి యు సి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుంచి వేతనాలు అందడం లేదని పెరిగిన వేతనాలు నూతన జీవో ప్రకారం అందించాలని అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు పారిశుధ్య సామాగ్రి అందించాలని వ్యక్తిగత భీమా రెన్యువల్ చేయాలని ఏకరూప దుస్తులు అందించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ గౌరవ సలహాదారు దామాల దయాకర్ రావు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వజేర్మియా కోశాధికారి కంభంపాటి ప్రకాష్ కార్యవర్గ సభ్యులు సుధాకర్ మరియు మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు కమిషనర్ సంపత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

## ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి ;** ప్రజలకు ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆశా వర్కర్లు పై పని భారం తగ్గించి పని భద్రత కల్పించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (CITU అనుబంధం) సింగరేణి మండల మహాసభ యూనియన్ అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షతన మంగళవారం కారేపల్లిలో నిర్వహించారు. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పేదల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్స్ కు పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనం అమలు చేయడం లేదని, ఆశాలను కనీసం కార్మికులుగా గుర్తించకుండా ఇన్సూరెన్స్, పిఎఫ్,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు కల్పించకుండా పనిచేయించడం శ్రమను దోచుకోవటమేనని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ఆశలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్లబోయిన రాధ, జంగా కళ్యాణి, సరస్వతి, ఈసాల ఈశ్వరి, అచ్చమ్మ, సుజాత, పద్మ, బుజ్జమ్మ, స్వాతి, విజయ్ కుమారి పాల్గొన్నారు.

**››› ఆశా వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల నూతన కమిటీ ఎన్నిక**

ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలో యూనియన్ సింగరేణి మండలం నూతన అధ్యక్షురాలిగా వాంకుడోత్ కమల, కార్యదర్శిగా ఎన్ పద్మ,ఉపాధ్యక్షురాలుగా జంగా కళ్యాణి,స్వాతి, సహాయ కార్యదర్శులుగా ఈసాల ఈశ్వరి, పి సుజాత, కోశాధికారిగా మేదరి కుమారి, మరో 10 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన చీరాల వెంకటేశ్వర్లు దంపతులు



**తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** తల్లాడ పట్టణంలోని సిపిఎం కార్యాలయం ఎదురుగా ఉన్న నారాయణపురం వెళ్లే రోడ్డులో గణేష్ నవరాత్రులలో భాగంగా వినాయక విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మంగళవారం మాజీ వార్డు మెంబర్ చీరాల వెంకటేశ్వర్లు, సైదమ్మ దంపతులు పిటలు మీద కూర్చొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హాజరైన భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో 108 రకాల వంటలతో వినాయకుడికి పూజలు

- అన్నదానంను ప్రారం భించిన అన్నమయ్య సేవా సమితి





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బోడ్రాయిబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు మంగళవారం అష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, విగ్రహదాత అంబాల వెంకన్న, సరస్వతి దంపతులు, కమిటీ సభ్యులు. పీటల మీద కుర్చోని 108 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. పూజారి చిలకమర్రి స్వామినాథ్ అధ్యుతంగా పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల వెంకన్న, సత్యవతి, పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, పంజాల రాజేష్, ఉషా దంపతులు, ఐతగాని రంగయ్య, ముద్రబోయిన వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, మీరా, బెజవాడ శ్రీకాంత్, త్రివేణి, ఐతగాని కోటి, కొండం వెంకన్న మౌనిక, సాయి ప్రియా, శైలజ, శ్రావణి, యశ్విత, శరణ్య, అనసూర్య, రేష్మ, రిహాన్, శిరిషా, సాయిశ్రీ, పాల్గొన్నారు.

- అన్నదానం ప్రారంభించిన అన్నమయ్య సేవా సమితి

జీళ్ళచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో అన్నమయ్య సేవా సమితి సభ్యులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. బోడ్రాయి బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 2000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విలేకరి వేము మోహన్ బాబు మృతికి సంతాపం





**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్ బాబు( 39 ) అకాల మృతికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య పలు దిన పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తహసిల్దార్ పులి సాంబశివుడు ఎస్సై హరిత మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు తో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలందరూ భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పించారు. మండలంలో మీడియా మిత్రులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి విలేకరిగా ఉంటూ గ్రామాలలో ఉన్న సమస్యలను వెలుగుదీశీ ప్రజా సమస్యల పరిష్కారంలో కలం రంగంలో అనేకమందికి సహకరించారని అనేక సేవలను చేశారని ఆయన సేవలను నల్ల బ్యాడ్జీలు ధరించి పూలమాలను వేసి జోహార్, జోహార్ అం టూ అ తి తక్కువ కాలం మరియు తక్కువ వయసులో అందరి ఆదరాభిమానాలను పొందిన విలేకరి అని కొనియాడుతూ వారి కుటుంబానికి ఓదార్పును ధైర్యాన్ని ఇచ్చారు.

## రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి:** కల్లూరు మండలం, లింగాల గ్రామ వాస్తవ్యులు, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ సోదరుడు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ మోహన్ బాబు చిన్న వయస్సులోనే మృతి చెందటం బాధాకరమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితంలోనూ మృదు స్వభావంతో అందరితో నవ్వుతూ పలకరిస్తూ, కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తిత్వం మోహన్ బాబుదని నామ గుర్తుచేశారు. శోకతప్తులైన వారి కుటుంబానికి దేవుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని కోరుతూ నామ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

- నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక
- జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి
- టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ, చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కరిషా అశోక్, నాయకులు సంతోష్.పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ ,వెంకటరెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డిని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పరామర్శించారు. ఇటీవల కృష్ణారెడ్డి సతీమణి మాజీ ఎంపీటీసీ వేమిరెడ్డి రామ తులశమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న సండ్ర ఆయనను పరామర్శించి ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పద్దెర్య పడోద్దని, ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, వజ్రాల రామిరెడ్డి, కోడూరు వీరకృష్ణ, పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, కాంపాటి జమలయ్య, వేమిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పోట్టేటి బ్రహ్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి :** నిరుపేదలకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, మహిళలకు అభయ హస్తం, రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండడి ఇజ్రాయిల్ నాయకత్వంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మండడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెంది నేటికీ 16 సంవత్సరాలు కావస్తుందని ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, మహిళలకు అభయ హస్తం, రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయన ఒక్కడికే దక్కుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగులోత్ మోహన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోహన్, షేక్ మదార్, డీలర్ సైదా, కిరణ్, నాగులు తదిదరులు పాల్గొన్నారు.

## అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో వంశీ జన్మదిన వేడుకలు



**తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి ) :** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వరికొల్లి వంశీ జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి హైదరాబాదులో నిర్వహించారు. హైదరాబాదులోని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యు వజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఇటువంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో తుది ఓటర్ జాబితా విడుదల



**బోనకల్, సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):** మండలంలోని 22 గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాను మంగళవారం ఎంపీడీఓ రురావత్ రమాదేవి విడుదల చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఓటర్లు 36,381 మంది ఉండగా అందులో పురుషులు 17,611, స్త్రీలు 18,769 మంది,ఇతరులు 1 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు




**తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణంలోని కొత్తగూడెం రూట్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని తల్లాడ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాప సుధాకర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనం మదిలో మహానేత సంక్షేమ పథకాలతో లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపిన దాతృత్వ నాయకుడు బీడు భూముల్లో ఆనందపు సిరులు నింపేందుకు జలయజ్ఞం చేపట్టిన రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రతి పథకం ప్రజా కోణం ప్రతి నిర్ణయం ప్రజా సంక్షేమం పరిపాలనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షం సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగం చేసి తెలుగు రాజకీయాలలో చెరగని ముద్ర వేసి జన హృదయాలను గెలిచిన జననేత ద గ్రేట్ లీడర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పావలా వడ్డీ రుణాలు, పేద ప్రజల కోసం 108, 104 వంటి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోట్రు కిరణ్ జన్మదిన వేడుకలు.



**కల్లూరు సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు,సండ్ర వెంకట వీరయ్య అనుచరులు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పోట్రు కిరణ్ జన్మదిన వేడుకలు కల్లూరు పట్టణం లో,బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్,లక్కినేని రఘు, మేకల కృష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరావుగ, సర్వనేని అంజయ్య , పెద్దబోయిన మల్లేశ్వరావు, పుసులూరి శ్రీను, దేవరపల్లి భాస్కరావు, కొమ్మినేని నరసింహారావు, గంగవరపు శ్రీను, బానోత్ కృష్ణ, కొరకొప్పు ప్రసాద్ గారు, పాస్టర్ యోనేష్, కాటేపల్లి రజని,ch కిరణ్,సందీప్, షేక్ కమ్లీ,రావుఫ్,సరాబ్ వెంకటేశ్వరావు,జమలయ్య,ఉబ్బన వెంక ట ర త్నం, వీర య్య, సామేలు, విశ్వనాథ ం, ఏ నుగుల అంజి,పిచ్చిరెడ్డి,కమ్మంపాటి రమేష్,కాకర్ల రామకృష్ణ,నేపాల్,కంచపోగు సురేష్ పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసుకోవాలి

- యూరియా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు
- ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలి
- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



**బోనకల్, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రావినూతల,పెద్దబీరవల్లి,కలకోట, బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో యూరియా పంపిణీ కార్యక్రమాన్నీ సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర,మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ పర్యవేక్షించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు.సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు,స్టాక్ రిజిస్టర్లు,సేల్ రిజిస్టర్లు,పాస్ మిషన్ పరిశీలించారు.ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు.రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.అదే విధంగా రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు,నానో యూరియా వాడటం ద్వారా 80 నుంచి 85 శాతం నత్రజని వినియోగ సామర్థ్యం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు. అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన పత్తి,వరి మరియు వివిధ పంటలలో ముందుగా నిలిచి ఉన్న వర్షపు నీటిని చిన్న చిన్న కాలువలు ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేసు కోవాలి అని తెలియజేశారు. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19: 19:19 లేదా 13:0:45 10 గ్రాములు లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సెక్రటరీలు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ టవర్ డబుల్ బెడ్రూంలో
# వీధి కుక్కల బీభత్సం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక టేకులపల్లి కెసిఆర్ టవర్ డబుల్ బెడ్ రూమ్ లో వీధి కుక్కలు భీభత్సం సృష్టించి భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. వివిధ రోజువారీ పనులు నిమిత్తం బయటకు వెళ్లాలంటే రెండు పడక గదుల సముదాయాలలో నివసించే ప్రజలు భయపడుతున్నారు మరీ ముఖ్యంగా వృద్ధులకు పిల్లలకు చాలా ప్రమాదకరంగా ఎప్పుడు అవి వెంటపడి ఏ ప్రమాదం తెస్తాయోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాల వెంట పరుగులు తీస్తూ వాహనదారులను కూడా భయానికి గురిచేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఉదయం మొదలుకొని రాత్రి వరకు వీధులలో తిరుగుతూ దాడులు చేయడం నిత్య కృత్యంగా మారింది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకముందే అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోగలరని కెసిఆర్ టవర్ రెండు పడక గదుల సముదాయ నివాస ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పవనకళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను రఘునాధపాలెం మండలం జనసేన అధ్యక్షుడు స్రవంతు కన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఖమ్మం బస్టాండ్ రోడ్,ఆధ్యా ఆస్పటల్ చైర్మన్ రాంప్రసాద్,గోపగాని రామారావు మురళి,రామకృష్ణ, రమేష్ జనసేన నాయకులు ,స్రవంతు కన్నా, కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు సచ్చు స్రవంతు కన్నా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవనకళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ప్రజలపట్ల అమితమైన ప్రేమాభిమానాలు.. సమాజం పట్ల అచంచలమైన బాధ్యత కలిగిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ అనునిత్యం రాష్ట్రాభివృద్ధి కోసం,నవ తరం ఆకాంక్షలు నెరవేర్చి వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని తపించే మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు.

# కాళేశ్వరాన్ని ఆపే ప్రయత్నం చేయటం సరైనది కాదు..

- తల్లాడలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..



**తల్లాడ, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు గోదావరి జలాలను ఆంధ్రకి తరలించే కుట్ర చేస్తుందని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నిరసనకు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలంలో రింగ్ రోడ్ లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ, కాంగ్రెస్ కుమ్మక్కై ప్రాజెక్ట్ ని ఆపే ప్రయత్నం చేస్తుంది ఇది తగదని, తెలంగాణలోని బీడు భూముల్లో బంగారం పండించే విధంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుతుందన్నారు. దీనిని ఎండగట్టే ప్రయత్నం వెనుక ప్రభుత్వం నీచమైన రాజకీయాలను చేస్తుందని ధ్వజమెత్తారు. శరీరంలో ఏదైనా భాగం జబ్బు చేస్తే దానిని బాగు చేసుకుంటాం అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో వేదిక భాగం దగ్గర ఒక పిల్లర్ కుంకుపోయిన విషయం తెలిసినదే దానిని బాగు చేయాల్సింది పోయి దాని పూర్తిగా శాశ్వతంగా మూసివేసే కుట్ర చేస్తుందని, ఇతర రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే విధంగా ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు నాగార్జునసాగర్ ద్వారా పంటలకు నీరందకపోతే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లిన సందర్భంలో ఇదే కాళేశ్వరం నీరు బయన్న వాగు ద్వారా పాలేరు చెరువులో నింపి పంట పొలాలకు అందించిన ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అని ప్రజలు ఈ విషయాన్ని మర్చిపోవద్దని వారన్నారు. ఎన్ని వానలు వచ్చినా ఎన్ని వరదలు వచ్చిన 10 లక్షల కుసెక్కుల వరదలు వచ్చిన దృఢంగా తట్టుకొని నిలబడి ఉన్న ప్రాజెక్టును పూర్తిగా ఎండగట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని అలాగే టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ను బదనం చేయాలని సిబిఐ విచారణ సాకుతో తెలంగాణ ఆస్తిత్వంపై మోడీ మరియు రేవంత్ రెడ్డి భారీ కుట్ర పందుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు షేక్ ఈసూబ్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కటికి నరసింహారావు, రేగళ్ల సత్యం, పరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, మాజీ ఎంపీటీసీ కనకయ్య, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, వనిగండ్ల అశోక్, తేలూరు రఘు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.